క్లుప్తంగా

గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభకు రండి

పెద్దశంకరంపేట(మెదక్): హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈ నెల 18న నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఆర్‌ఎంపీ, పీఎంపీ సీపీ అండ్ ఈపీ సంఘం బాధ్యులు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ.. శిక్షణ పొందిన 13 వేల మంది కమ్యూనిటీ పారామెడిక్స్‌కు వెంటనే సర్టిఫికేట్స్ అందజేయాలని, ఆర్‌ఎంపీ, పీఎంపీలపై టీజీఎంసీ పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల నుంచి ఆర్‌ఎంపీ, పీఎంపీలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జంగం రాఘవులు, రాష్ట్ర నాయకుడు అనిల్‌కుమార్, సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

బ్యాంకు లింకేజీ లక్ష్యాన్ని చేరుకోవాలి



మాట్లాడుతున్న డీపీఎం మోహన్

పెద్దశంకరంపేట(మెదక్): బ్యాంకు లింకేజీ లక్ష్యాన్ని చేరుకోవాలని డీపీఎం మోహన్ అన్నారు. శనివారం స్త్రీశక్తి భవన్‌లో నిర్వహించిన ఐకేపీ సిబ్బంది సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చిలోగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని, బ్యాంకు లింకేజీ రుణాలపై గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న రుణాల రికవరీపై వివరించాలని సూచించారు. స్త్రీనిధి రుణాలు సక్రమంగా వినియోగించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం గోపాల్, సీసీలు యోహాన్, నిరంజన్, సిబ్బంది స్వరూప, సాయిరెడ్డి తదితరులున్నారు.

పొదుపుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సొసైటీ సభ్యులు

పాపన్నపేట(మెదక్): విద్యార్థులకు పొదుపుపై అవగాహన ఉండాలని వలంటీర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు తెలిపారు. శనివారం పాపన్నపేట మండలం నాగ్సాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో సభ్యులు మాట్లాడుతూ.. బ్యాంకుల్లో వినియోగదారులకు అనేక స్కీంలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగత బీమా, మార్కెట్ షేర్‌లు, రకరకాల స్కీంల గురించి వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటింటి సర్వే

చిలప్‌చెడ్(నర్సాపూర్): గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేయించుకోలేని యజమానులు నేటి ఆదివారం నుంచి ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే చేయించుకోవాలని ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 98 శాతం వరకు పూర్తయిందని, మిగిలిన వారు సర్వే చేయించుకునేందుకు ఈ నెల 16 నుంచి 28 వరకు సమయం ఉందన్నారు. సర్వే చేయించాల్సిన యజమానులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాపాస్ బుక్కు జిరాక్స్‌లు తీసుకురావాలని సూచించారు. సర్వేకు కావాల్సిన దరఖాస్తు ఫామ్స్ కార్యాలయంలోనే అందుబాటులో ఉన్నాయన్నారు.

విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు



మల్కాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్‌లో నూతనంగా నిర్మించిన దుర్గా మల్లేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించనున్న పూజల్లో శనివారం ఉదయం 8 గంటలకు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమిరిశెట్టి సతీష్‌కుమార్ గుప్తా, వీణ దంపతులు నిర్మించిన శివ పంచాయతనం, దేవతామూర్తులను గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం గురువందనం, వేదస్వస్తి, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాషణ, యాగశాల ప్రవేశం, అఖండదీప స్థాపన, వాస్తు పూజ, నవగ్రహ సహిత సర్వతిభద్ర మండపారాధన, ప్రధాన కలశ స్థాపన తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామస్తులు, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

సేవాలాల్ మార్గంలో నడవాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఆయా పార్టీల నాయకులు

నర్సాపూర్: శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. పట్టణంలో సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బంజారా సంఘం, ఎంప్లాయిస్ సేవా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, బంజారా సంఘం, ఎంప్లాయిస్ సేవా సంఘం ప్రతినిధులు రాంచందర్, చత్రునాయక్, సామ్యానాయక్, బబియానాయక్, ఆయా పార్టీల నాయకులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో శనివారం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారాభేరి ఆధ్వర్యంలో గిరిజనులు ధర్మాసాగర్‌గేట్ నుంచి కౌడిపల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కౌడిపల్లి బస్టాండ్ వద్ద క్రేన్ ద్వారా సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి వేర్వేరుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడారు. అనంతరం కౌడిపల్లిలో జగదాంబ, సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజునాయక్, మాజీ జెడ్పీటీసీ కవిత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, విద్యుత్‌శాఖ ఏడీ దశరథ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సునీతకృష్ణ, ప్రవీణ్‌కుమార్, గిరిజన నాయకులున్నారు.

తండాల్లో బోగ్ బండార్

శివ్వంపేట(నర్సాపూర్): ప్రతీ ఒక్కరు సేవాలాల్ అనుసరించిన మార్గంలో నడవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన తండాల్లో బోగ్ బండార్ నిర్వహించి ర్యాలీ చేశారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే హాజరై, మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి భూమి కేటాయింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రమణగౌడ్, హరికృష్ణ, మన్సూర్, చంద్రగౌడ్, లక్ష్మీకాంతారావు, యాదగౌడ్, నవీన్‌గుప్తా, గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్, పూల్‌సింగ్, రవినాయక్, రాజేందర్‌నాయక్, హర్జనాయక్, ఆంజనేయులు, లక్ష్మీనర్సయ్య, నరేందర్, వైద్యురాలు సాయిసౌమ్య తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ తండాలు, గ్రామాల్లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బోగ్ బండార్ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంతో పాటు నడిమితండాలోని భవానీమాత ఆలయం వద్ద బోగ్ బండార్ నిర్వహించి, సేవాలాల్ జయంతి వేడుకలను జరుపుకొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫకీరాగోపి, శ్రీనివాస్, జీవన్, రవి, లాలు, రమేశ్, సూర్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో సేవాలాల్ జయంతిని జరుపుకొన్నారు. పేట కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజునాయక్, సంఘం బాధ్యులు రమేష్, విఠల్, గోపాల్ తదితరులున్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): హోమంలో పాల్గొన్న భక్తులు

రేగోడ్(మెదక్): సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు పీర్యానాయక్ అన్నారు. మండల కేంద్రం రేగోడ్‌లో సేవాలాల్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కిషన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంరావు కులకర్ణి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో సేవాలాల్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అంజనేయులుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



తూప్రాన్: బోనాలతో మహిళలు



కౌడిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు



పెద్దశంకరంపేటలో..

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మనోహరాబాద్(తూప్రాన్): ఉపాధ్యాయులతో విద్యార్థులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులు కలెక్టర్, డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ, హెచ్‌ఎంలుగా హర్షవర్ధన్, పునీత్, రిషిత, రేశ్విత, జశ్వంత్‌లతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థుల బోధనాసరళిని ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో..

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. పదో తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా పావని, ఎంఈఓగా ప్రతిమ, డీఈఓగా భవాని, ఆర్జేడీగా శివానీలు వ్యవహరించారు. ఉత్తమ బోధన చేసినవారికి ఉపాధ్యాయులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.



మెదక్ కలెక్టరేట్: ఫతేనగర్ ప్రభుత్వ పాఠశాలలో..

ఫతేనగర్ ప్రభుత్వ పాఠశాలలో..

మెదక్ కలెక్టరేట్: పట్టణంలోని ఫతేనగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. 7వ తరగతి విద్యార్థులు డీఈఓగా వైష్ణవి, ఎంఈఓగా జావేదలీ అమన్, హెచ్‌ఎంగా నుమానుద్దీన్ మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు దిలీప్‌కుమార్, ఉపాధ్యాయబృందం అభినందించి బహుమతులు అందజేశారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా రమ్య బాధ్యతల స్వీకరణ

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో శనివారం డిప్యూటీ తహసీల్దార్‌గా నాగిల్ల రమ్య నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆమె సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహించి, అక్కడి నుంచి పదోన్నతిపై మండల కేంద్రానికి డిప్యూటీ తహసీల్దార్‌గా వచ్చినట్లు అన్నారు.



కొనసాగుతున్న హనుమాన్ పూజలు

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో శనివారం రెండో రోజు హనుమాన్ విగ్రహ పునఃప్రతిష్ఠాపన వేడుకలు కొనసాగుతున్నాయి. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు హోమం తదితర పూజలు చేశారు. ఆదివారం నిర్వహించే ఆంజనేయ స్వామి పునః ప్రతిష్ఠాపనకు రంగంపేట పీఠాధిపతి మాధవనంద స్వామి హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంతప్ప, ఆకుల శ్రీనివాస్, గౌస్, గురుమూర్తి, నరేందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బీకొండ రాములు, దోమకొండ కిషన్‌రెడ్డి, టీ.రవిందర్, కే.శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నవాత్ వెంకటేశం పాల్గొన్నారు.



ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

బిందు సేద్యం యూనిట్ల ఏర్పాటు

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా రైతులకు బిందు సేద్యం యూనిట్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సెహగల్ ఫౌండేషన్ ప్రోగ్రాం లీడ్ వాణి మాట్లాడుతూ.. మండలంలోని పోతాన్‌పల్లి, కసాన్‌పల్లి, రాంపూర్, రుక్మాపూర్ గ్రామాల్లో 19 మంది మహిళా రైతులకు హైటెక్ సీడ్ సౌజన్యంతో బిందుసేద్యం యూనిట్లు ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. నీటి సంరక్షణలో భాగంగా బిందు సేద్యంతో మూడు రెట్ల అధిక విస్తీర్ణంలో పంటలు పండించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. బిందు సేద్యంతో ఉత్పాదకత పెంపు, కలుపుతో పాటు వ్యాధి నియంత్రణ సాధ్యపడుతుందనే ఉద్దేశంతో మహిళా రైతులకు బిందు సేద్యం యూనిట్లు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెహగల్ ప్రతినిధులు అవినాష్, విజయ్, శ్రవణ్, బాబు మహిళా రైతులు పాల్గొన్నారు.



రాంపూర్‌లో బిందు సేద్యం యూనిట్‌ను ప్రారంభిస్తున్న సెహగల్ ప్రతినిధులు

నాణ్యమైన భోజనం అందించండి

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన, రుచికరమైన భోజనం అందజేయాలని ఎంఈఓ విఠల్, డిప్యూటీ తహసీల్దార్ సింధూజ అన్నారు. శనివారం వారు మండలంలోని చండూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి, తరగతి గదులు, విద్యార్థుల సామర్థ్యం, మధ్యాహ్న భోజనం తయారీ, మౌలిక వసతులను పరిశీలించి, విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ విఠల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు వడ్డించే భోజనం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. భోజనం వడ్డించే ముందు ఉపాధ్యాయులు ఆ భోజనాన్ని రుచి చూసి, రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



చండూర్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న విఠల్, సింధూజ

విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించండి



మాట్లాడుతున్న హెచ్‌ఎం రమేశ్

చిలప్‌చెడ్(నర్సాపూర్): పదో తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు చదువుపై ఆసక్తి కనబరిచేలా వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని హెచ్‌ఎం రమేశ్ అన్నారు. శనివారం ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు భద్రత కల్పిస్తూ, వారికి ఎలాంటి పనులు చెప్పకుండా చదువుకునేందుకు స్వేచ్ఛను ఇవ్వాలన్నారు. ముఖ్యంగా వారిని గమనిస్తూ, టీవీ, మొబైల్స్‌కు దూరంగా ఉండేలా చూడాలన్నారు. అనంతరం ఆయన పాఠశాల, స్పోర్ట్స్ నిధుల గురించి చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉమా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దంత వ్యాధులపై అవగాహన అవసరం

దంత వైద్య నిపుణులు డా.లావణ్య

నర్సాపూర్ రూరల్: దంత వ్యాధులపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని దంత వైద్య నిపుణులు డాక్టర్ లావణ్య విద్యార్థులకు సూచించారు. శనివారం పెద్దచింతకుంటలోని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దంత వ్యాధులపై అవగాహన, ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు, చెవి వినికిడి వంటి ప్రమాదాలకు కారణం అవుతుందన్నారు. జిగురు పదార్థాలు తిన్నప్పుడు నోటిని శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళలో కచ్చితంగా బ్రష్ చేసుకోవాలని తెలిపారు. ఏదైనా తిన్న ప్రతిసారి నోటితో పుక్కిలించి ఉమ్మాలన్నారు. అనంతరం ఎంఎన్ఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దంత వైద్య శిబిరంలో విద్యార్థుల దంతాలను పరీక్షించి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్ కుమార్, అధ్యాపకులు రుక్మిణి, హేమంత్, మహేందర్ రెడ్డి, రాజు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల దంతాలను పరీక్షిస్తున్న డా.లావణ్య

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి



మాట్లాడుతున్న బీజేపీ మండలాధ్యక్షుడు నాగేశ్

చిలప్‌చెడ్(నర్సాపూర్): జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని బీజేపీ మండలాధ్యక్షుడు నగేష్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో నాగేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించేలా ప్రతీ నాయకుడు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, నాయకులు నారాయణరెడ్డి, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

నర్సాపూర్: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా పార్టీ అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శనివారం వారు పలువురు స్థానిక నాయకులతో కలిసి బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా నర్సాపూర్‌తో పాటు మండలంలోని పెద్దచింతకుంట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో తమ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులిద్దరు గెలువడం ఖాయమన్నారు. వారి వెంట పార్టీ ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ రమేశ్‌గౌడ్, పార్టీ నాయకులు నగేష్, నారాయణ రెడ్డి, శంకర్, రాజు, రాంలు, దాసు, రవి ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని నియోజకవర్గ ఇన్‌చార్జి సులోచన తెలిపారు. శనివారం కౌడిపల్లి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య, పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, మండలాధ్యక్షుడు రాకేశ్, అంజాగౌడ్, కృష్ణ, మోమిన్ పాల్గొన్నారు.

మెదక్‌జోన్: ఎమ్మెల్సీగా బీజేపీ బలపర్చిన అభ్యర్థులనే గెలిపించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ అన్నారు. మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. శనివారం మెదక్ పట్టణంలోని డిగ్రీ కళాశాలలో పలువురు పట్టభద్రులను ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కూతురు దీక్షారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్‌పాండే, రాష్ట్ర నాయకులు అరవింద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ మెదక్, సంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు, పార్టీ నాయకులు



విద్యార్థులతో మాట్లాడుతున్న బీజేవైఎం నేతలు



కౌడిపల్లిలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

నివాళి



నివాళులర్పిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

అల్లాదుర్గం(మెదక్): చేగుంట మండలంలో సీఆర్‌పీలుగా విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శనివారం అల్లాదుర్గం ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి శంషొద్దీన్, మెసెంజర్ల రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్ మాట్లాడుతూ.. మృతి చెందిన చెగుంట సీఆర్‌పీలు రమేశ్, శ్రీనివాస్ ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు ఆర్థికసాయం అందజేయాలన్నారు. ఇందులో ఈశ్వరయ్య, వెంకటేశం, యాదగిరి పాల్గొన్నారు.

మృతదేహంతో నిరసన

చేగుంట(తూప్రాన్): రోడ్డు ప్రమాదంలో మృతి కారణమైన చిన్నశివునూర్ ఆటో యజమాని కిషన్ ఇంటివద్ద శ్రీనివాస్ మృతదేహంతో బాధిత కుటుంబీకులు నిరసన వ్యక్తం చేశారు. ఆటోను అతి వేగంతో నడపడంతో బైకును ఆటో ఢీకొట్టి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమైనట్లు బాధితులు వాపోయారు. శ్రీనివాస్ కుటుంబీకులకు పరిహారం అందిస్తేనే మృతదేహం తరలిస్తామని శ్రీనివాస్ బంధువులు పట్టుబట్టారు. దీంతో చిన్నశివునూర్‌లో శాంతిభద్రతల సమస్య ఏర్పడే అవకాశం ఉందని భావించిన రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్ గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబీకులకు న్యాయం జరిపించేందుకు కృషి చేస్తానని మృతుడి బంధువులను శాంతింపజేశారు. సీఐ హామీతో శాంతించిన మృతుడి బంధువులు శ్రీనివాస్ మృతదేహాన్ని శనివారం సాయంత్రం తరలించారు.

ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఆర్పీలు రమేశ్, శ్రీనివాస్‌ల కుటుంబాలకు 20 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం అందించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేశ్ డిమాండ్ చేశారు. సీఆర్పీల చిత్రపటాలకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూలమాలలతో నివాళులర్పించి ప్రభుత్వం మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు.



సీఆర్పీల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు